సంపుటి :02 సంచిక :121 పేజీలు :04

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 02, జూలై 2025

## ప్రైవేటు స్కూల్ వద్దు.. ప్రభుత్వ బడే ముద్దు..




స్కూల్ బస్సులను అడ్డుకున్న తిరుమలగిరి గ్రామస్తులు

03



## 'ఉగ్రా' క్రమంలో శ్రీ భద్రకాళిమాత

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు బుధవారంతో ఏడవ రోజుకు చేరుకున్నాయి.

– అక్షరదర్బార్, వరంగల్

## జనవరి 28 నుంచి
# మేడారం జాతర




- మహా జాతర తేదీలు నిర్ణయించిన పూజారుల సంఘం
- తొలిరోజు 28న సారలమ్మ, రెండోరోజు 29న సమ్మక్క గద్దెకు
- 30న మొక్కులు సమర్పించుకోనున్న భక్తులు
- 31న వనదేవతల వన ప్రవేశం

## ఆ బిర్యానీ సెంటర్లంటే
# పోలీస్‌కు మొహబ్బత్..?

- వేళాపాళ లేకుండా నిర్వహణ
- తెల్లవార్లూ బిర్యాని విక్రయాలు

02

- అర్ధరాత్రి నుంచి ఫుల్ డిమాండ్
- మందు బాబులతో హంగామా
- కుర్షిద్, తయ్యబ్ బిర్యానీ యజమానుల ఇష్టారాజ్యం
- పట్టించుకోని పోలీసులు

వరంగల్ మండిబజార్ లోని కుర్షిద్, తయ్యబ్ బిర్యానీ అంటే ఇష్ట పడని వారు ఉండరు. ఈ బిర్యానీ సెంటర్లు ఎంత ఫేమస్ అంటే అర్ధరాత్రి 1 గంట నుంచి 3 గంటల వరకు ఘుమ ఘుమలాడే వేడి వేడి బిర్యానీ దొరుకుతుంది. వరంగల్ ట్రై సిటీలో వందల బిర్యానీ షాపులు రాత్రి 11 గంటల లోపే బంద్ పెడితే అక్కడి ప్రత్యేకత ఏంటనేది జవాబు లేని ప్రశ్న. ఏళ్ల తరబడి ఈ వ్యవహారం నిర్విరామంగా కొనసాగుతున్న స్థానిక పోలీసులు పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ఆ బిర్యానీ లంటే వాళ్లకు కూడా ఇష్టమేనట. ఇది పబ్లిక్ లో కొంత కాలంగా నడుస్తున్న చర్చ. ఈ నేపథ్యంలో కుర్షిద్, తయ్యబ్ బిర్యానీ లంటే పోలీసులకు ఎందుకంత మొహబ్బత్ అనే విమర్శలు లేకపోలేదు. – అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి




02

## వ్యవసాయశాఖ
# ఉన్నట్టా? లేనట్టా?

వరంగల్ కమిషనరేట్ పరిధిలో పెస్టిసైడ్స్, ఎరువుల మాఫియా

04

- వ్యవసాయశాఖ పర్యవేక్షణ కొరవడంతో తారస్థాయికి అక్రమాలు
- నకిలీ, కాలం చెల్లిన ఎరువులు, పెస్టిసైడ్స్ అమ్మకం
- రైతులకు మాయమాటలు చెప్పి అంటగడుతున్న వైనం..
- టాస్క్ ఫోర్స్ దాడుల్లో నిత్యం పట్టుబడుతున్న నిందితులు
- అయినప్పటికీ మొద్దు నిద్ర వదలని అగ్రి అధికారులు, సిబ్బంది

వ్యవసాయ సీజన్ నేపథ్యంలో మార్కెట్‌లో నకిలీ, కాలంచెల్లిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుల విక్రయం రోజురోజుకూ పెరుగుతూ ఉన్నది. రైతులు సాగు పనుల్లో బిజీ బిజీగా ఉంటున్నారు. సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు పెస్టిసైడ్స్ దుకాణల వద్ద బారులు తీరుతున్నారు. కానీ, రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందడం లేదు. ధర తక్కువ అని రైతులకు గాలం వేసి కొందరు పెస్టిసైడ్స్ షాపుల యజమానులు వారికి నకిలీ ఎరువులు, పెస్టిసైడ్స్ అంటగడుతున్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాజమానుల దోపడీ తారస్థాయికి చేరింది. టాస్క్‌ఫోర్స్ దాడుల్లో తరచూ కాలం చెల్లిన, నకిలీ విత్తనాలు పట్టుడుతుండటమే అందుకు నిదర్శనం. ఇంత జరుగుతున్నా వ్యవసాయశాఖ మొద్దు నిద్ర వదలడం లేదు. వందలాది మంది రైతులు నకిలీల బారిన పడి మోసపోతున్నా కళ్లు తెరవడం లేదు. అక్రమార్కులను పట్టుకోవడంలో అగ్రి అధికారులు పాల్గొనడం లేదు. దీన్నిబట్టి చూస్తే కమిషనరేట్ పరిధిలో అసలు వ్యవసాయశాఖ ఉన్నట్టా.. లేనట్టా.. అనే సందేహం కూడా కనిపిస్తున్నది. యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు అలవాటుపడి వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది దాడుల సంగతి మరచిపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. - అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి





# జనవరి 28 నుంచి మేడారం జాతర

- మహా జాతర తేదీలు నిర్ణయించిన పూజారుల సంఘం
- తొలిరోజు 28న సారలమ్మ, రెండోరోజు 29న సమ్మక్క గద్దెకు
- 30న మొక్కులు సమర్పించుకోనున్న భక్తులు
- 31న వనదేవతల వన ప్రవేశం



అక్షరదర్బార్, మేడారం : రెండేళ్లకోసారి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ మహా జాతర తేదీలను జాతర పూజారుల (వడ్డెలు) సంఘం నిర్ణయించింది. 2026 జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు మేడారంలో సమ్మక్క సారలమ్మ మహా జాతరకు నిర్ణయించినట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర నాలుగు రోజులపాటు జరగనుంది. ఇందులో భాగంగా జనవరి 28న బుధవారం సాయంత్రం సారలమ్మ అమ్మవారు, గోవిందరాజు, పగిడిద్దరాజులు గద్దెకు చేరుకోనున్నారు. తెల్లవారి 29 న గురువారం సాయంత్రం 6 గంటలకు సమ్మక్క అమ్మవారు గద్దెకు వస్తారు. 30న శుక్రవారం భక్తులు తమ ఇలవేల్పులకు మొక్కులను సమర్పిస్తారు. 31న శనివారం సాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో మహా జాతర ముగిసిపోతుంది. ఈ మేరకు పూజారుల సంఘం నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఒక ప్రకటనలో తెలిపారు. కోటి మందికి పైగా భక్తులు హాజరయ్యే ఈ వనదేవతల జాతరకు తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారు.



## నిబద్ధతతో విధులు నిర్వహించాలి

ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



అక్షరదర్బార్, ఎల్కతుర్తి: పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకు పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ వున్నారు.

## నీరు నిల్వ ఉండకుండా చర్యలు

ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి

అక్షరదర్బార్, వరంగల్: కాలనీలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా పరిధి 3వ డివిజన్ పైడిపల్లి, కొత్తగూడెంలోని ఎస్సీ, బీసీ కాలనీలలో వర్షపు నీరు తమ ఇళ్లలోకి చేరుతుందని స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన శాసనసభ్యులు మేయర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను షిభారాణి అనిల్ కుమార్, సీఎంహెచ్ ఓ డా రాజారెడ్డి, ఏంహెచ్ ఓ డా రాజేష్, ఈఈ సంతోష్ బాబు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆ బిర్యానీ సెంటర్లంటే పోలీస్ కు మొహబ్బత్..?

- వేళాపాళ లేకుండా నిర్వహణ
- తెల్లవార్లూ బిర్యాని విక్రయాలు
- అర్థరాత్రి నుంచి ఫుల్ డిమాండ్
- మందు బాబులతో హంగామా
- కుర్షిద్, తయ్యబ్ బిర్యానీ యజమానుల ఇష్టారాజ్యం
- పట్టించుకోని పోలీసులు

**అక్షరదర్బార్, హనుమకొండ ప్రతినిధి :** వరంగల్ మండిబజార్ లోని కుర్షిద్, తయ్యబ్ బిర్యానీ అంటే ఇష్ట పడని వారు ఉండరు. ఈ బిర్యానీ సెంటర్లు ఎంత ఫేమస్ అంటే అర్ధరాత్రి 1 గంట నుంచి 3 గంటల వరకు ఘుమఘుమలాడే వేడి వేడి బిర్యానీ దొరుకుతుంది. వరంగల్ ట్రై సిటీలో వందల బిర్యానీ షాపులు రాత్రి 11 గంటల లోపే బంద్ పెడితే అక్కడి ప్రత్యేకత ఏంటనేది జవాబు లేని ప్రశ్న. ఏళ్ల తరబడి ఈ వ్యవహారం నిర్విరామంగా కొనసాగుతున్న స్థానిక పోలీసులు పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ఆ బిర్యానీ లంటే వాళ్లకు కూడా ఇష్టమేనట. ఇది పబ్లిక్ లో కొంతకాలంగా నడుస్తున్న చర్చ. ఈ నేపథ్యంలో కుర్షిద్, తయ్యబ్ బిర్యానీ లంటే పోలీసులకు ఎందుకంత మొహబ్బత్ అనే విమర్శలు లేకపోలేదు.

- తెల్లార్లు బిర్యానీ రుచులు




ఈ కాలంలో బిర్యానీ అంటే ఇష్టపడని వారు ఉండరు. రోజులో ఏ టైం అయినా సరే బిర్యానీ దొరుకుతుందంటే పనిగట్టుకొని వెళ్లి తినే బిర్యానీ ప్రియుల సంఖ్య ఎక్కువేనని చెప్పాలి. ఇప్పుడు మార్కెట్ లో రకరకాలుగా బిర్యానీ సెంటర్లు వెలిసాయి. ఇటీవల వరంగల్, హనుమకొండ, కాజిపేట నగరాల్లో పెద్ద సంఖ్యలో మండి పేరిట పెద్ద సంఖ్యలో బిర్యానీ సెంటర్లు పుట్టుకొచ్చాయి. కానీ నగరంలో ఎన్ని బిర్యానీ సెంటర్లు వచ్చిన మండిబజార్ లోని కుర్షిద్, తయ్యబ్ సెంటర్లకు ఉన్న డిమాండ్ మాత్రం తగ్గడం లేదట. ఎందుకంటే అక్కడ ఉదయం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత తెల్లవారు 3 గంటల వరకు బిర్యానీ దొరుకడమే. అక్కడ ఏ టైంలోనైనా సరే బిర్యానీ కోసం బిర్యానీ ప్రియులు గుంపులుగా వేచి వుంటారు. నగరంలో రాత్రి 11 గంటల వరకే అన్ని వాణిజ్య, వ్యాపార సముదాయాలు మూయించి వేసే పోలీసులు అటు వైపు కన్నెత్తి చూడారంటే అతిశయోక్తి కాదు. మరీ వారి మధ్య ఎంతటి బలమైన సంబంధం ఉంటే గానీ అక్కడ బిర్యానీ అమ్మకాలు వేళా పాళ లేకుండా కొనసాగుతున్న పట్టించు కోవడం లేదనే ప్రచారం జరుగుతోంది.

### - అంత మామూలే..?

మండిబజార్ లోని ఈ రెండు బిర్యానీ షాప్ లు మాత్రమే తెల్లవార్లు నడిపించడం వెనుక మతలబు ఏంటనేది కొంతకాలంగా నడుస్తున్న చర్చ. పోలీసులు సైతం ఆ బిర్యానీ షాపుల విషయంలో చూసీచూడనట్లుగా వ్యవహారిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీస్ అధికారులు ఆ బిర్యానీ సెంటర్ల నిర్వాహకుల నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. అందువాళ్ళే ఆ బిర్యానీ సెంటర్లు తెల్లవార్లు ఇష్టారాజ్యాంగ నడుస్తున్నట్లు తెలుస్తోంది. అర్దరాత్రి వేళ మందు బాబులు బిర్యానీ కోసం అక్కడ నానా హంగామా చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ప్రాంతానికి ఎంత మంది పోలీస్ అధికారులు వచ్చి పోతున్నప్పటికి ఆ బిర్యానీ సెంటర్ల నిర్వహణ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**అక్షర దర్బార్, దుగ్గొండి :** దుగ్గొండి మండలంలోని చలపతి గ్రామానికి చెందిన పూసల సంఘం కులస్తులు మంగళవారం వన భోజనాలకు తరలి వెళ్లారు ఈ సందర్భంగా పూసల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ముదురుకోల కృష్ణ,జిల్లా గౌరవ అధ్యక్షులు మధ్యబోయిన వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మద్దబోయిన ప్రశాంత్, మండల అధ్యక్షుడు ముదురుకోల కుమారస్వామి, కుల పెద్దమనిషి ,బోశెట్టి సుధాకర్, ముదురుకోల రమేష్, బోశెట్టి రంజిత్, ముదురుకోల వెంకన్న, పట్టెం శ్రీనివాస్,రాజయ్య ,ముదురుకోల రాజు, అనిల్,శ్రావణ్, సురేష్, సామ్రాట్ ,అనిల్, హరీష్ ,అఖిల్ , రాకేష్, అక్షయ్, ఐలయ్య,నరేష్, సాయిరాం, విగ్నేష్, బిక్షపతి, రాజు, మహేష్, పిల్లి రాజు, పున్నం చంద్రుడు, రాజు, శ్రీను, రవి, సురేష్, సారయ్య, రమేష్ పాల్గొన్నారు.



## జూనియర్ కాలేజీలో సమస్యలను పరిష్కరించాలి

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఏబీవీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో నిరసన నిర్వహించారు. అతను మాట్లాడుతూ, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ, చెన్నారావుపేట, పాకాల కొత్తగూడం, గూడూరు ప్రాంతాల నుండి విద్యార్థులు చేరుతున్నప్పటికీ తరగతి గదులు, మరుగుదొడ్లు లేవని, వర్షాకాలంలో పాత భవనం నుంచి పెచ్చులు ఊడిపడుతూ ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని చెప్పారు. విద్యార్థులు సురక్షితంగా చదువుకోవడానికి వసతులు కల్పించాలని, జిల్లా కలెక్టర్ నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసనలో ఏబీవీఎస్ఎఫ్ నాయకులు ప్రశాంత్, వినయ్, రాము, రఘు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సబ్ సెంటర్ కు ఉపకరణాలు అందజేసిన ఎక్సెల్ అసోసియేషన్

అక్షర దర్బార్, రేగొండ : మండల కేంద్రంలో కొత్తగా నిర్మితమైన ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్కి అవసరమైన ఉపకరణాలను ఎక్సెల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. మెడికల్ ఆఫీసర్ హిమబిందు చేసిన అభ్యర్థనపై స్పందించిన ఎక్సెల్ అసోసియేషన్, టేబుల్స్, చైర్స్, బెంచీలు, వాటర్ డిస్పెన్సర్ ఏర్పాటు చేసింది.ఉపకరణాలను రేగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టంగూరి మనోహర్ రెడ్డి హెల్త్ సబ్ సెంటర్కి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్యం, విద్య కోసం ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తానని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు గుండాల శంకర్ మాట్లాడుతూ, గతంలో కూడా రేగొండ ప్రైమరీ హెల్త్ సెంటర్కి రెండు లక్షల రూపాయల విలువైన సదుపాయాలు అందించినట్టు గుర్తు చేశారు. ప్రజల సంక్షేమం కోసం సేవలు కొనసాగిస్తామని తెలిపారు.

# టేకుమట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైం : ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్‌పరిశీలించారు.ఈ సందర్భంగా సిబ్బంది విధుల నిర్వహణ, సమస్యలు, రికార్డుల నిర్వహణ, కేసుల స్థితిగతులు, శాంతి భద్రతల అంశాలపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేసులు త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్ రావు, చిట్యాల సీఐ డి. మల్లేష్, టేకుమట్ల ఎస్ఐ డి. సుధాకర్, ఎస్పీ సీసీ ఫనియుద్దిన్ పాల్గొన్నారు.





# శ్రీవాణిది ప్రభుత్వ హత్య

## మాజీ ఎమ్మెల్యే చల్లా

అక్షరదర్బార్, పరకాల : పరకాల మండలంలోని మల్లక్కపేట సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో విద్యార్థిని ఏకు శ్రీవాణి ఆత్మహత్య కాదని ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన హత్య అని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. బుధవారం శ్రీవాణి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి గురుకుల పాఠశాలలో పరిస్థితులను పరిశీలించి మిగతా విద్యార్థులకు ధైర్యం చెప్పాలని, ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, యువజన నాయకులు కూడా ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం

- క్షతగాత్రులకయ్యే వైద్య ఖర్చులన్నీ మావే..
- వారి కుటుంబ పోషణ సంగతి కూడా మేమే చూసుకుంటాం..
- పాశమైలారం ఘటనపై స్పందించిన సిగాచి యాజమాన్యం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలో ప్రమాదంపై సిగాచీ పరిశ్రమ యాజమాన్యం స్పందించింది. పేలుడు కారణంగా బుధవారం 40 మంది కార్మికులు, సిబ్బంది మృతిచెందినట్లు స్పష్టం చేసింది. మరో 33 మంది క్షతగాత్రులు అయినట్లు తెలిపింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇస్తామని ప్రకటించింది. గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని, అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చింది. కార్మికులకు అన్ని రకాల బీమా క్లెయిమ్లు చెల్లిస్తామని చెప్పింది. క్షతగాత్రుల వైద్య ఖర్చులు భరిస్తామని, వారి కుటుంబ పోషణ బాధ్యత కూడా తమదేనని తెలిపింది. సిగాచి యాజమాన్యం తరఫున కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు ఆయన లేఖ రాసినట్లు వెల్లడించారు. ప్రమాదం సంభవించడానికి కారణం రియాక్టర్ పేలుడు కాదని తెలిపారు. ప్రభుత్వం విచారణ పూర్తి చేసిన తర్వాత నివేదిక ఇస్తుందన్నారు. ఆ తర్వాత అసలు విషయాలు బయటకు వస్తాయని తెలిపారు.



## ఇప్పటికీ లభించని కొందరి ఆచూకీ?

పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదంలో 40 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం కార్మికుల కుటుంబసభ్యులు పరిశ్రమ వద్ద ఆందోళన చేపట్టారు. గల్లంతయిన తమ వారి ఆచూకీ తెలపాలని బాధితులు డిమాండ్ చేశారు. సహాయకచర్యలు వేగంగా జరగడం లేదని ఆరోపించారు. సహాయక చర్యలు త్వరితగతిన చేపట్టి తమ వారిని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అగ్నిప్రమాదం ఘటనలో మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నది. వైద్యులు మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. డీఎన్ఏ రిపోర్టుల ఆధారంగా కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగిస్తున్నారు. తాజాగా అధికారులు ఐదు మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పగించారు. దీంతో ఇప్పటి వరకు 11 మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పగించినట్లయింది. పటాన్చెరు ఆస్పత్రి మార్చురీలో మరో 18 గుర్తుతెలియని మృతదేహాలున్నాయి. ప్రమాదంలో గల్లంతైన 11 మంది ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఆస్పత్రిలో ఇంకా 34 మంది క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు.

# ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తాం

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తెలిపారు. చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో బుధవారం పలు రహదారి నిర్మాణ, విస్తరణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.నెక్కొండ మండల కేంద్రం నుంచి సాయిరెడ్డిపల్లి వరకు రూ.4.30 కోట్ల వ్యయంతో బీటీ రహదారి, సూరిపెల్లి-చిన్నకొరుపోలు వరకు రూ.2 కోట్ల రహదారి పునరుద్ధరణ, జల్లి-లింగగిరి రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.చెన్నారావుపేట మండలంలో అమీనాబాద్-దీక్షకుంట రహదారి, ఎల్లయ్యగూడెం-బాపునగర్, పాపయ్యపేట-అయోధ్యనగర్, అమీనాబాద్-శంకరమ్మ తండా, గొల్లపల్లి-ఈర్యా తండా, ఈర్యా తండా-బాల్యానాయక్ తండా, చెన్నారావుపేట-చంద్రుతండా వరకు కలిపి సుమారు రూ.50 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణ, పునరుద్ధరణ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ, రోడ్లు పూర్తి కావడంతో ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తొలగి, రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ప్రాంతంలో పకడ్బందీగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి, రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రైవేటు స్కూల్ వద్దు..

# ప్రభుత్వ బడే ముద్దు..

## స్కూల్ బస్సులను అడ్డుకున్న తిరుమలగిరి గ్రామస్తులు

అక్షరదర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో యువకులు, వివిధ పార్టీ నాయకులు,గ్రామస్తులు బుధవారం ప్రైవేట్ స్కూల్ బస్సులను గ్రామంలోకి రాకుండా అడ్డుకున్నారు. ప్రైవేట్ స్కూల్స్ వద్దు. ప్రభుత్వ బడే ముద్దు అంటూ పలు స్లోగాన్ లతో స్కూల్ బస్సులను ఆపి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా గ్రామ ప్రభుత్వ పాఠశాల లోకి పంపి విద్యను అభ్యసించే లా విద్యార్థుల తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు. వేలకు వేలు ఫీజులు చెల్లించి జేబులు గుల్ల చేసుకోవద్దని ప్రభుత్వ పాఠశాలలో అన్ని ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కాదని ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను పంపించవద్దని విద్యార్థుల తల్లిదండ్రులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ ఊకంటి నిర్మల, ప్రైమరీ స్కూల్ చైర్మన్ మచ్చిక వసంత, నాయకులు నిమ్మల విజేందర్, రొంటాల వెంకటస్వామి,జున్నుపాల కుమారస్వామి,అకుతోట తిరుపతి, దేశ్మీ కిరణ్,మచ్చిక శివ శంకర్,గ్రామస్తులు కోడారి సురేష్,ఈర సతీష్,సుంకరి వినయ్,భాషబోయిన ఓదాకర్,లాంచాని శివ,సుంకరి శ్రీధర్,కుక్కల రమేష్, గంగదారి తిరుపతి, తదితరులు ఉన్నారు.




# ఫోటోగ్రాఫర్స్ ఆత్మీయ సమ్మేళనం



అక్షరదర్బార్, వెంకటాపురం(నూగూరు): మండల పరిధిలోని పాలెం వాగు ప్రాజెక్టు వద్ద వాజేడు, వెంకటాపురం మండలాల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులను మేళతాళాలతో ఆహ్వానించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న కాలంలో టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోగ్రఫీలో నైపుణ్యం సాధించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుటుంబ భరోస పథకంలో అందరు చేరి వాటి ఫలాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడదాసు సునీల్, వాజేడు వెంకటాపురం స్పందన యూనియన్ అధ్యక్షుడు చంద్రకళ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాగం సాంబశివరావు, ఉపాధ్యక్షులు మాటూరి సతీష్, చెన్నం రాజు, దాడిశెట్టి నాగేశ్వరరావు, బొల్లె నరసింహారావు, కుప్ప సాంబశివరావు, ప్రసాద్, బన్నీ, బంధ రవి, వంకాయల రాము, చిట్యాల రవీందర్, పానెం సతీష్, అశోక్, సాయి, కిషోర్, రంజిత్, ఆనంద్ , మనోజ్, తగరం భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు

అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగల అశోక్ సూచించారు. భూపాలపల్లి ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మొగుళ్ళపల్లి మండలంలోని కొరికిశాల ప్రభుత్వ మోడల్ స్కూల్లో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, సైబర్ నేరస్తులు ఫేక్ పోలీస్ అధికారులుగా పరిచయం చేసి "డిజిటల్ అరెస్ట్" పేరుతో బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం జరుగుతోందని, డిజిటల్ అరెస్ట్ అనేది అసలు ఉండదని స్పష్టం చేశారు. ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే 1930 నంబర్కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. మరియు మ్యాట్రిమోనియల్ సైట్లు, ఫేక్ పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లు, బ్యాంకు డెబిట్/క్రెడిట్ కార్డుల వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పరాదని హెచ్చరించారు. రైతు బంధు, రైతు బీమా, రైతు భరోసా వంటి పథకాల పేరుతో వచ్చే ఫేక్ యాప్స్ డౌన్లోడ్ చేయవద్దని కోరారు.

# శ్రీవాణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్



అక్షర దర్బార్, పరకాల : పరకాల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న శ్రీవాణి ఆత్మహత్య ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థిని మరణం అనేక అనుమానాలకు తావిస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మూడురోజులు కావొచ్చినా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. బాధ్యుల్ని శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని, శ్రీవాణి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో పర్యవేక్షణ లేకుండా పరిస్థితి బిగవుతున్నట్టు ఆరోపిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంతో శాఖ నిర్వీర్యమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమావేశంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు విజయ్, పీటర్, గోవింద్, బన్నీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ ప్రారంభంలోనే నీటి విడుదల సంతోషకరం

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



అక్షర దర్బార్, ఖానాపురం : రబీ సీజన్ ఆరంభంలోనే రైతుల కోసం నీటిని విడుదల చేయడం సంతోషకరమని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు. బుధవారం ఖానాపూర్ మండలంలోని పాఖాల తూముల గేట్లను ఎత్తి నీటిని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలువల్లో చేరిన చెత్త, మట్టి, చెదారాన్ని తొలగించేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి శుభ్రపరిచినట్లు తెలిపారు. వచ్చే సీజన్కు మిగిలిన కాలువల లైనింగ్ పనులు పూర్తి చేసి చివరి చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. జానయ్య, నీటిపారుదల శాఖ అధికారులు, నియోజకవర్గ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# వ్యవసాయశాఖ ఉన్నట్టా? లేనట్టా?

- వరంగల్ కమిషనరేట్ పరిధిలో పెస్టిసైడ్స్, ఎరువుల మాఫియా
- వ్యవసాయశాఖ పర్యవేక్షణ కొరవడంతో తారస్థాయికి అక్రమాలు
- నకిలీ, కాలం చెల్లిన ఎరువులు, పెస్టిసైడ్స్ అమ్మకం
- రైతులకు మాయమాటలు చెప్పి అంటగడుతున్న వైనం..
- టాస్క్‌ఫోర్స్ దాడుల్లో నిత్యం పట్టుబడుతున్న నిందితులు
- అయినప్పటికీ మొద్దు నిద్ర వదలని అగ్రి అధికారులు, సిబ్బంది



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: గతనెల 26న వరంగల్ జిల్లా నల్లబెల్లి మండం రేలకుంటలోని ఓ పెస్టిసైడ్స్ దుకాణంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించి కాలం చెల్లిన రూ.14.93 లక్షల విలువైన ఎరువులు, పురుగు మందులను పట్టుకున్నారు. నిందితుడు దేవా సుధీర్‌బాబుపై కేసులు నమోదు చేయించారు. దుగ్గొండి మండలం కేంద్రంలోని పెస్టిసైడ్స్ దుకాణంలో గత నెల 27న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించి రూ.48,600 విలువైన నకిలీ ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బట్టు నాగరాజును అదుపులోకి తీసుకున్నారు. ఇదే మండల కేంద్రంలో మరో షాపులో దాడులు నిర్వహించి రూ.25 వేల విలువైన పెస్టిసైడ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇదేరోజు నర్సంపేట మండలం చంద్రయ్యపల్లిలో దాడులు నిర్వహించి రూ.58 వేల విలువైన నకిలీ పెస్టిసైడ్స్‌ను పట్టుకున్నారు. నిందితుడు బాషబోయిన రాజును అదుపులోకి తీసుకున్నారు. గత నెల 30న వరంగల్ నగరంలోని అబ్బనికుంట ప్రాంతంలోని ఓ షాపులో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించి రూ.38 వేల విలువైన నకిలీ పెస్టిసైడ్స్, పురుగు మందులను పట్టుకున్నారు. నిందితుడు కంది రమేశ్‌పై కేసు నమోదు చేయించారు.

## - మూడు నెలల క్రితం..

మార్చి 5న వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రైతులను మోసం చేస్తూ అక్రమార్కులు పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నారు. మట్టెవాడ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు మార్చిలో ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేశారు. ముఠా నుంచి ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా రూ.34 లక్షల విలువైన నకిలీ, కాలం చెల్లిన పురుగు మందులు, ఎరువులను పట్టుకున్నారు. ఇదే నెలలో వరంగల్ నగరంలోని గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానాస్పదంగా కనిపించిన కారును తనిఖీ చేశారు. కారులో పురుగు మందల డబ్బాలను గుర్తించారు. నిందితుల్లో ఒకరైనా కర్ణాటకకు చెందిన బళ్లారికి చెందిన కాట్రగౌడ భాస్కర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్‌లోని చర్లపల్లి ప్రాంతంలోని గోడౌన్‌పై దాడి చేసి నకిలీ దందాలో భాగస్వాములైన హైదరాబాద్ కు చెందిన నగమోకడి రంగారావు, ముద్దంగుల ఆదిత్య, పిట్ట నవీన్, శ్రీకాంత్‌ను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి వాహనాలతో పాటు మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకున్నారు.

## ప్రేక్షక పాత్ర వహిస్తున్న వ్యవసాయశాఖ

దాడులన్నింటిలో టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బందే చేస్తుండగా, వ్యవసాయశాఖ కేవలం ప్రేక్షక పాత్ర వహిస్తున్నది. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందేలా చూడటం వ్యవసాయశాఖ అధికారుల విధి. కానీ.. వరంగల్ జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమై నేపథ్యంలో వారు నిత్యం క్షేత్రస్థాయికి వెళ్లి షాపులను తనిఖీ చేయాల్సి ఉండగా, వారు ఆ పని చేయడం లేదు. టాస్క్‌ఫోర్స్ దాడుల్లో జిల్లాలో వరుసగా నకిలీ, కాలం చెల్లిన ఎరువులు, విత్తనాలు పట్టుబడుతున్నా.. వారిలో చలనం ఉండటం లేదు. దీంతో వ్యవసాయశాఖ అధికారుల వ్యవహార శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు అలవాటుపడి వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది దాడుల సంగతి మరచిపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## - రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..

నకిలీ క్రిమీ సంహారక మందుల విక్రయాలు బహిరంగ మార్కెట్లో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. రైతులు క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసే ముందు స్థానిక వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలు పాటించాలి. ముఖ్యంగా లైసెన్స్ లేని దుకాణదారు లేదా డీలర్ల వద్ద పురుగుల మందులు కొనుగోలు చేయకూడదు. దీంతో పాటు అవసరానికి మంచి మందులు కొనుగోలు చేయరాదు. ఎక్కువ కాలం నిల్వ చేయడం వల్ల పురుగుల మందులు పాడైపోవచ్చు. డబ్బాలపై తప్పకుండా లేబుల్ గమనించాల్సిందే. క్రిమి సంహారక మందుల కొనుగోలు సమయంలో ఏదైనా మందు డబ్బాపై లేబుల్ ఉందో లేదో గమనించాలి. లేబుల్ లేని వాటిని కొనుగోలు చేయరాదు. లేబుల్‌తో పాటు సీసాపై ప్రకటించిన పేరు, మందు శాతం, పరిమాణం, విష ప్రభావానికి సంబంధించిన సూచనలు, పిచికారి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గమనించాలి. సీలు తీసినటువంటి, లేదా మందు లీకైనట్లుగా ఉన్నటువంటి మందు డబ్బాలు, ప్యాకెట్లు వంటివి కొనుగోలు చేయకూడదు. కొనుగోలు చేసిన మందులకు బిల్లులు తప్పకుండా పొందాలి. బిల్లులో మీరు కొన్నటువంటి ప్రొడక్ట్స్ యొక్క వివరాలు సరిచూసుకోవాలి. క్రిమిసంహారక మందుల్లో వాటి యొక్క విష ప్రభావాన్ని గురించి సమచారం రంగుల రూపంలో ఉంటుంది. కాంతి వంతమైన ఎరుపు రంగులో ఉన్నట్లయితే అది అత్యంత విషపూరితమైనది అని అర్థం. మందు సీసా పసుపు రంగులో ఉన్నట్లయితే అది విషపూరితమైనది. నీలి రందు మందు సీసా విషపూరితమైన క్రిమిసంహారక మందును కలిగి ఉంటుంది. ఆకుపచ్చ రంగు మందు సీసాలో కొద్ది మోతాదులో విష పూరితమైన మందు ఉంటుంది. క్రిమి సంహారక మందులు ఉండే సీసాలను నిల్వచేయడంలో కూడా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. కొన్ని రకాల మందులను అతి శీతల ప్రదేశాల్లో లేదా అతిగా ఎండ సోకే ప్రదేశాల్లో నిల్వ చేయరాదు. దీంతో పాటు ఈ మందు సీసాలను ఆహార పదార్థాలు నిల్వ చేసే చోట మరియు చిన్నపిల్లలకు అందుబాటులో ఉంచకూడదు. క్రిమిసంహారక మందుల కొనుగోలు విషయంలో జాగ్రత్తలు వహించినట్లయితే పంట నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించవచ్చు. అదే విధంగా లాభాలు గడించవచ్చు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్లో నకిలీ క్రిమి సంహారక మందులు 30 శాతం మేరకు ఉన్నాయి. కొనుగోలు సమయంలో తగు జాగ్రత్తలు వహించి, క్రిమి సంహారక మందులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

# అంగన్వాడీ సెంటర్లలో హాజరు శాతం పెంచాలి

## సూపర్ వైజర్ జయప్రద



అక్షర దర్బార్, చిట్యాల : అంగన్వాడీ సెంటర్లలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల నమోదు, హాజరు శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద అన్నారు. బుధవారం చిట్యాల మండలంలోని గుంటూరుపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఆమె అధ్యక్షతన సెక్టార్ సమావేశం జరిగింది. ఇందులో 30 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.సూపర్వైజర్ మాట్లాడుతూ, ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు సమయపాలన పాటించాలన్నారు. ప్రతి నెల పిల్లల బరువు, ఎత్తు కొలిచి, శామ్, మామ్ పిల్లలను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. 14–18 ఏళ్ల కిషోర బాలికలకు కూడా బరువు, ఎత్తు కొలిచి పల్లి పట్టీలు అందించాలని తెలిపారు.అంతేగాక, ఆషాఢ మాసం సందర్భంగా ఐకేపీ సభ్యులు, టీచర్లతో కలిసి సంప్రదాయంగా గోరింటాకు పెట్టుకోవడం జరిగింది. గోరింటాకు వల్ల శరీర వేడి తగ్గి కుటుంబం సుఖసంతోషాలతో ఉంటుందని ఆమె వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో పరిశుభ్ర నీరు, పరిశుభ్రత పాటించాలని సూచించారు.

# కంఠాత్మకూర్ లో వన మహోత్సవం

అక్షర దర్బార్, పరకాల : వన మహోత్సవంలో భాగంగా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ పంచాయతీలో మొక్కల పంపిణీ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి బక్కి నవీన్ కుమార్, నడికూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గజ్జెల విమల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. మండల ప్రత్యేక అధికారి నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఇంటికి ఒక మొక్క నాటండి, ఆక్సిజన్ శాతాన్ని పెంచండి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం పి ఓ రవి, ఏపీఓ విద్యావతి, పంచాయతీ కార్యదర్శి భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

